నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023 | JOGULAMBA GADWALA | పేజీలు PAGES : 12

ఎన్నికల ప్రచారంలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. గుండెల నిండా గులాబీ జెండా రెపరెపలాడుతున్నది. గ్రామాలు, పట్టణాలను గులాబీ దండు ముంచెత్తుతున్నది. స్వచ్ఛందంగా తరలివస్తున్న జనజాతరతో ప్రచారం హోరెత్తుతున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు నిత్యం ప్రజలతో మమేకమవుతుండడంతో అభిమాన నాయకులకు బ్యాండ్ బాజాలతో, మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. మహిళలు మంగళహారతులతో నీరాజనం పడుతున్నారు. జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అన్న నినాదాలు మార్మోగుతున్నాయి. శుక్రవారం ఉమ్మడి జిల్లాలో గులాబీ శ్రేణుల ప్రచారం జోరుగా సాగింది. వనపర్తిలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, మహబూబ్‌నగర్, హన్వాడ మండలంలో క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మల్దకల్ మండలంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, రాజోళి, వడ్డేపల్లి మండలాల్లో ఎమ్మెల్యే అబ్రహం పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ.. ప్రతిపక్షాల తీరును ఎండగట్టారు..

- నెట్‌వర్క్, మహబూబ్‌నగర్


వనపర్తిలో దివ్యాంగుడితో కరచాలనం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

మల్దకల్ మండలం తాటికుంటలో ఎమ్మెల్యే బండ్లకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


# నీరాజనం

- ఉమ్మడి జిల్లాలో కారు.. ప్రచార హోరు
- జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- నిత్యం ప్రజలతో మమేకమవుతున్న మంత్రులు, ఎమ్మెల్యే, నాయకులు
- జనజాతరను తలపిస్తున్న పల్లెలు, పట్నాలు
- ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు
- సీఎం కేసీఆర్ వెంటే మేమంటూ ప్రకటనలు

సెంటర్ స్ప్రెడ్‌లో..


మద్దెలబండలో ప్రసంగిస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల

పచ్చర్లలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం


- ఎస్సై అవినీతి ఆరోపణలపై విచారణ
- భూతగాదా కేసు నుంచి తప్పించేందుకు రూ.2 లక్షల ఒప్పందం?
- మల్కాపూర్ వాసి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ
- ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్

IV

## నవాబ్‌పేట పీఎస్‌లో ఏసీబీ దాడులు


ఎన్నికల వ్యయ పరిశీలకుడితో కలెక్టర్, ఎస్పీ

వివరాలు 8లో..

## నిష్పక్షపాతంగా లెక్కించాలి

- అపోహలకు తావివ్వొద్దు
- సమన్వయంతో పనిచేయాలి
- ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్‌కుమార్ ఝూ


రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

8

- ఎస్పీ రితిరాజ్

## సీఎం సభకు పటిష్ట భద్రత

- ఉమ్మడి జిల్లాలో తొలి రోజు ఆరు నామినేషన్లు
- ఐదు నియోజకవర్గాల్లో బోణీ
- కొల్లాపూర్‌లో రెండు, కల్వకుర్తి, కందనూలు, అలంపూర్, పాలమూరులో ఒక్కోటి దాఖలు
- ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్లు

## నామినేషన్ల ఘట్టం మొదలైంది

4


కొల్లాపూర్‌లో రిటర్నింగ్ అధికారికి బీఆర్ఎస్ తరపున నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న బీరం విజయ